# సిద్దిపేట సంగారెడ్డి మెదక్



శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 పేజీలు : 10





## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ లో కీలక పాత్ర పోషిస్తాయని, నేరస్తులను పట్టుకోవడం సులభతరం అవుతుందని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు కొండపాక మండలం దుద్దెడలో దాతల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చన్నారు. నేరరహిత  సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు

## వైద్య సిబ్బందిని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్



విధుల యందు బాధ్యతారహిత్యంతో వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు

అనధికారికంగా  కొల్చారం వైద్య సిబ్బంది విధులకు గైర్హాజరవుతున్నట్లు ఆకస్మిక సందర్శనలో గుర్తించిన కలెక్టర్

బాధ్యతారాహిత్యానికి  కొల్చారం ఆరోగ్య కేంద్ర సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్న కలెక్టర్

కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక సందర్శనలో వైద్య సిబ్బందిపై వేటు

సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

### హుస్నాబాద్ నియోజకవర్గంను

## అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



జంక్షన్ ల సుందరీకరణ, సెంట్రల్ లైటింగ్, స్వాగత తోరణాలతో అభివృద్ధి చేస్తున్నాం

గ్రామాల్లో ఏ సమస్య పరిష్కారం చేస్తున్నాం

12 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు

సుడిగాలి పర్యటన చేసిన

మంత్రి పొన్నం ప్రభాకర్

*హుస్నాబాద్ నియోజకవర్గం మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన చేశారు. నియోజకవర్గంలోనీ సైదాపూర్, కోహెడ, హుస్నాబాద్ మున్సిపాలిటీ లలో దాదాపు 12 కోట్ల రూపాయలు తో పలు అభివృధి పనులకు శంకుస్థాపన చేశారు.*



# హుస్నాబాద్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం






**జంక్షన్ ల సుందరీకరణ, సెంట్రల్ లైటింగ్, స్వాగత తోరణాలతో అభివృద్ధి చేస్తున్నాం**

**గ్రామాల్లో ఏ సమస్య పరిష్కారం చేస్తున్నాం**

**12 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు**

**సుడిగాలి పర్యటన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**




**హుస్నాబాద్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ నియోజకవర్గం మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన చేశారు. నియోజకవర్గంలోనీ సైదాపూర్, కోహెడ, హుస్నాబాద్ మున్సిపాలిటీ లలో దాదాపు 12 కోట్ల రూపాయలు తో పలు అభివృధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని బంజేరుపల్లి గ్రామంలో 2.47 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో బంజేరుపల్లి నుండి పందిల్ల వయా గొల్లపల్లి వరకు పిఆర్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పొట్లపల్లి నుండి పరివేద వరకు 2.07 కోట్ల రూపాయల వ్యయంతో పిఆర్ రోడ్డుకి శంకుస్థాపన చేశారు. హుస్నాబాద్ టౌన్ లో 2 కోట్ల రూపాయల వ్యయంతో పల్లె చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హుస్నాబాద్ పట్టణంలో 3 కోట్ల రూపాయలు వ్యయంతో హుస్నాబాద్ మున్సిపాలిటీ లోని శ్రీ చైతన్య స్కూల్ నుండి పెట్రోల్ పంపు వరకు సెంట్రల్ మీడియం అవెన్యూ ప్లాంటేషన్ అభివృద్ధి, సుందరీకరణ స్వాగత తోరణాల నిర్మాణము, కూడలీల అభివృద్ధి, సుందరికరణ చేయుటకు శంకుస్థాపన చేశారు. అనంతరం హుస్నాబాద్ బస్ స్టేషన్ ఆవరణలో 1932 లో నిజాం కాలం నాటి ఆల్బియన్ బస్ మోడల్ ను ప్రారంభించారు. కోహెడ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గొట్లమిట్ట నుండి నారాయణపూర్ వెళ్ళే రోడ్డులో 91.55 లక్షల రూపాయల వ్యయంతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చాలా కాలంగా బ్రిడ్జి నిర్మాణానికి ఎదురు చూస్తున్న గ్రామస్తులకు బ్రిడ్జి శంకుస్థాపన చేసుకోవడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. పనులు వేగంగా చేసి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాచాపూర్ గ్రామంలో 57 లక్షల రూపాయల వ్యయంతో కోహెడ నుండి మైసంపల్లి వయా షేర్ అలీ నగర్, సీసీ పల్లి కాచాపూర్ రోడ్డులో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సైదాపూర్ మండలంలోని నల్ల రామయ్య పల్లెలో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఆకునూరు గ్రామంలో కేజీబీవి పాఠశాలలో 90 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డార్మెంటరీ హాల్, భవన మరమత్తులు, మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన తోపాటు 5 లక్షల రూపాయల తో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. అనంతరం మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశారు. వేంకటేశ్వర్లపల్లి లో 5 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ప్రారంభించారు. బూడిదపల్లిలో 5 లక్షల రూపాయల వ్యయంతో ఓపెన్ జిమ్ ప్రారంభం 12 లక్షల రూపాయల వ్యయంతో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశారు. ఎక్లాస్ పూర్ లో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తాం: నియోజకవర్గంలోని గ్రామాల్లో ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తున్నామనీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గ్రామాల్లో రోడ్లు,నాళాలు, అంగన్వాడీ భవనాలు ,గ్రామ పంచాయతీ భవనాలు ఇలా అభివృద్ధి పనులు ప్రారంభించుకుంటున్నామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం మొత్తం మహిళా సంఘాలకు మా నాన్న పేరు మీద స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నామని ప్రతి హోటల్ లో స్టీల్ సామాగ్రి ఉండేలా పంపిణీ చేశామన్నారు. హుస్నాబాద్ బస్టాండ్ పరిసరాల్లో ఉన్న ఖాళీ స్థలంలో జంక్షన్ అభివృద్ధి కొరకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఆర్టీసీ ఉద్యోగులు కలిసి హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో 1932 నాటి నిజాం నవాబు ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్ మోడల్ ను ఇక్కడ ప్రారంభించుకున్నామన్నారు. ఉద్యోగ కల్పనకు మౌలిక సదుపాయాలు: హుస్నాబాద్ అన్ని రకాల అభివృద్ధి చేస్తూ టూరిజం, విద్య, ఇండస్ట్రియల్, అగ్రికల్చరల్, ఉద్యోగ కల్పనకు సంబంధించి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ అవెన్యూ ప్లాంటేషన్, జంక్షన్ డెవలప్మెంట్ చేసుకున్నామని 2 కోట్ల రూపాయలతో పల్లె చెరువు అభివృద్ధికి చేసుకుంటామని పేర్కొన్నారు. నాలుగు జిల్లాల మధ్యలో ఉన్న హుస్నాబాద్ కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ జనగాం జిల్లాలకు మధ్యలో ఉండడంతో అభివృద్ధి చేయడానికి శాతవాహన యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు, ఇండస్ట్రియల్ పార్కు, మహాసముద్రం గండి టూరిజం ప్రాజెక్ట్ సర్దార్ సర్వాయి పాపన్న నిర్మించిన ఎల్లమ్మ గుడి, పొట్లపల్లి శివాలయం ఇందులో భాగమై ఈ ప్రాంతమంతా అభివృద్ధి అయ్యేలా కార్యచరణ తీసుకున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం: తెలంగాణలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం,రేషన్ కార్డులు ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లు హైమవతి, పమేలా సత్పతి , అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆర్డీవో రామ్మూర్తి,ఈఈ, డీఎం, ఆర్ఎం, సిద్దిపేట జిల్లా గ్రంథాలయాల చైర్మన్ కేడం లింగమూర్తి, ఏఎం సి కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు, మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ, పున్న లావణ్య సది , వల్లపు రాజు,శ్రీనివాస్, సరోజన, బూరుగు కృష్ణస్వామి, ఎల్లమ్మ గుడి డైరెక్టర్ పెరమండ్ల నర్సాగౌడ్, బిక్యానాయక్, ఠాకూర్ భగవాన్ సింగ్, కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ వేటకు హరీష్ రావు చేయూత

**–అడుగు బయట పెడితేనే బంగారు భవిష్యత్తు**

**– ఈ 13 న విపంచిలో మెగా జాబ్ మేళా**



**సిద్దిపేట, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):–** ఉన్నత చదువులు చదివి ఉద్యోగం లభించక ఖాళీగా ఉన్న యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో మాజీ మంత్రి హరీష్ రావు చొరవతో సిద్దిపేట లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈనెల 13వ తేదీన సిద్దిపేటలో నిర్వహించే మెగా జాబ్ మేళాకు వచ్చి మీ కలలను సాకారం చేసుకోవాలని కోరారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కృషితో ఏర్పాటు చేయనున్న జాబ్ మేళా పోస్టర్ ను గురువారం నాడు పార్టీ పట్టణ అధ్యక్షులు సంపత్ రెడ్డి,మచ్చ వేణుగోపాల్ రెడ్డి, పాలసాయిరాం, ఆంజనేయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని,మీ చదువుకు సార్థకత చేకూరాలన్నా.. మీ తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరాలన్నా.. బంగారు భవిష్యత్తు వైపు మీ అడుగులు పడాలన్నా ఈ జాబ్ మేళా వైపు అడిగేయండి.. ఒక్క అడుగు బయటకు పెట్టండి.. మీ జీవిత ఆశయాన్ని సాధించుకోవాలన్నారు. ఎంత సేపు సిద్దిపేట లోనే ఉండి ఉద్యోగం చేస్తూ ఇక్కడే ఉంటా అనే మీ ఆలోచన నుండి బయట కు రావాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేట నియోజకవర్గ నిరుద్యోగ యువతి యువకుల కోసం జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నారని.. ఉద్యోగం చిన్నదా పెద్దదా అని కాకుండా ఏదో ఒక ఉద్యోగం చేస్తా కావాలి అనే తపన ఉండాలన్నారు.పదవ తరగతి నుండి ఇంజనీరింగ్ చదివిన యువతి యువకులకు మంచి అవకాశాలు రానున్నాయని, జాబ్ మేళా లో ఇరవై కంపెనీ లు నలభై మంది హెచ్.ఆర్ లు పాల్గొంటారన్నారు. ఆసక్తిగలవారు కరపత్రం లోని క్యూ ఆర్ కోడ్ లో రిజిస్ట్రేషన్ కావాలని, ఇంజనీరింగ్ విద్యార్థులకు టెక్ మహీంద్ర, టి సి ఎస్, ఇన్ఫోసిస్ కంపెనీ లు, ఐ టి ఐ వాళ్లకు ఎం ఆర్ ఎఫ్ కంపెనీ వంటి సంస్థల్లో ఉద్యోగ అవకాశం లభించే అవకాశం ఉందన్నారు. జాబ్ మేళా కు వచ్చే యువత నాలుగు సెట్ల బయోడేటా తీసుకురావాలని కోరారు.

## నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ అధిపతిగా ఇంజనీర్ కుల్మన్ ఘీసింగ్ నియామకం

**హైదరాబాద్ :** నేపాల్లో హింసాత్మక నిరసనలతో నెలకొన్న రాజకీయ సంక్షోభానికి తాత్కాలికంగా తెరపడింది. యువత (జెన్–జి) చేపట్టిన ఉద్యమం తీవ్రరూపం దాల్చడంతో ఓలి ప్రభుత్వం కుప్పకూలింది. దీంతో దేశాన్ని ఎన్నికల వరకు నడిపేందుకు ఏర్పాటైన అపద్ధర్మ ప్రభుత్వ సారథిగా ప్రముఖ ఇంజనీర్, నేపాల్ విద్యుత్ అథారిటీ అధిపతి కుల్మన్ ఘీసింగ్ ఎంపికయ్యారు. దేశంలో విద్యుత్ కోతలకు చరమగీతం పాడిన వ్యక్తిగా, అవినీతి మరకలేని స్వచ్ఛమైన నేతగా ఆయనకు మంచి పేరుంది.అవినీతి, అసమర్థ పాలనకు వ్యతిరేకంగా జెన్–జి యువత చేపట్టిన ఉద్యమం తీవ్ర రూపం దాల్చడంతో ఓలి ప్రధాని పదవి నుంచి తప్పుకోగా, నిరసనకారులు పార్లమెంటు భవనానికి నిప్పుపెట్టారు. ఈ అనూహ్య పరిణామాల నేపథ్యంలో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు చర్చలు జరిగాయి. తొలుత ఖాట్మండు మేయర్ బాలెన్ షా, మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీలా కార్కీ పేర్లు బలంగా వినిపించాయి. రాజ్యాంగ, న్యాయపరమైన అడ్డంకులతో పాటు, తన వయసు కూడా సహకరించదని సుశీలా కార్కీ తప్పుకున్నారు. దీంతో అందరికీ ఆమోదయోగ్యుడైన కుల్మన్

# డిఎల్ పిఓ కార్యాలయం తక్షణమే ఏర్పాటు చేయాలి

**ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం**

**జహీరాబాద్,సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )**జహీరాబాద్ ను రెవెన్యూ డివిజన్ గా మార్చాలని అన్నీ రాజకీయ పక్షాలు, యువజన సంఘాలు, కుల సంఘాలు, ప్రజలు అఖిల పక్షంగా ఏర్పడి నిరసనదీక్షలు,నిరాహార దీక్షలు,ఆందోళనలు చేయడం జరిగింది. ప్రజల ఆందోళనలకు ప్రభుత్వం తలొగ్గి ఆనాడు జహీరాబాద్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడం జరిగింది. డివిజన్ గా మారిన తర్వాత ఆర్డిఓ కార్యాలయం, డిఎస్పీ కార్యాలయం మాత్రమే ఇక్కడ ఏర్పాటు చేసారు. డివిజన్ ఏర్పడి సుమారు 10 సంవత్సరాలు అవుతున్న ఇంకా కొన్ని డివిజన్ స్థాయి కార్యాలయాలు రాలేదు. ఇంకా జిల్లా కేంద్రం సంగారెడ్డిలో నే కొనసాగు తున్నాయి, అందులో ముఖ్యంగా డిఎల్ పీవో కలదు ఇది డివిజన్ స్థాయి కార్యాలయం జిల్లా కేంద్రం నుండే కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు కార్యాలయం అక్కడే కొనసాగు తున్నది,దీని వలన ప్రజలు తీవ్రమైన అసౌ కర్యానికి గురి అవుతున్నారు. ముఖ్యంగా గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగ లేదు. గ్రామాల బాగోగులు చూడాల్సిన బాధ్యత కార్యదర్శుల పైన ఉన్నది ఆజమాషీ



చేయాల్సిన డిఎల్ పిఓ కార్యాలయానికి ఉంటుంది గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలిగితే డీఎల్ పిఓ కు విన్నవిస్తారు. ఈ కార్యాలయం జహీరాబాద్ లో లేనందున సంగారెడ్డికి వెళ్లలేక తీవ్ర సమస్యలతో సత మతమవుతున్నారు. కాబట్టి జిల్లా అధికారు లు దృష్టి సారించి జహీరాబాద్ డివిజన్ కు సంబంధించిన డీఎల్ పిఓ కార్యాలయాన్ని వెంటనే జహీరాబాద్ లో ప్రారంభించి ప్రజల సమస్యలను తీర్చాలని డిమాండ్. ఈ కార్యక్రమంలో నాయకులు శికారి గోపాల్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, సి.యం.విష్ణువర్ధన్ రెడ్డి, లు ఉన్నారు

# భూభారతి దరఖాస్తులు 95 పరిష్కారం

**తహసిల్దార్ బాల లక్ష్మి**


**వెల్దుర్తి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 11** వెల్దుర్తి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వెల్దుర్తి తహశీల్దార్ బాల లక్ష్మి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతు భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతిలో వెల్దుర్తి మండల రైతులు 2436 దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ బాల లక్ష్మి తెలిపారు. గురువారం ప్రభుత్వ ఆదేశాలమేరకు భూభారతితో పాటు ఇతర గ్రామసభల ద్వారా రైతులు దరఖాస్తు చేసుకున్న ఆర్జీలను పరిశీలిస్తున్నామన్నారు. గ్రామసభల ద్వారా 120 పలు భూసంబంధిత సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు రాగ, అందులో 95 దరఖాస్తులు పరిష్కరించామన్నారు. భూభారతిలో పిఓటి 1214, సాదా బైనమా265, మిస్సింగ్ సర్వే 505, పాసుబుక్ కరెక్షన్ 54, ల్యాండ్ మేచర్ కరెక్షన్12 ఎక్సెంట్ కరెక్షన్ 45, పౌతి కోసం 78, పెండింగ్ వెరిఫికేషన్ 70, అటవీ రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం కోసం ఎడు, భూముల్లో కబ్జాలు



ఉండి కొత్త పాస్ బుక్కుల మంజూరు కోసం 123 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అధికార బృందామంత సంయుక్తంగా కలిసి క్షుణ్ణంగా దరఖాస్తులును పరిశీలించి సమస్యలను పరిశీలిస్తామన్నారు.

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ సెప్టెంబర్ 5. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులను సన్మానం.





**ఎంపీడీవో రమేష్ బాబు.**

**మండలానికి చెందిన 13 ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది**

**కల్హే ర్. 11.సెప్టెంబర్. ట ప్రజా జ్యోతి.** ఈ సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్లో గురువారం రోజు మండల పరిషత్ సమావేశ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కల్హే ర్ సమావేశ మందిరములో ఉత్తమ ఉపాధ్యాయులకు ఎన్నికైన. ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఉపాధ్యాయ దినోత్సవం సర్వేపల్లి రాధాకృష్ణన్ దినోత్సవం సందర్భంగా ఈరోజు కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు నిర్వహించారు ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రమేష్ బాబు. కల్హే ర్. ఎస్ఐ మధుసూదన్ రెడ్డి ఎస్. తాసిల్దార్ కే శివ శ్రీనివాస్. ఎం.పీ.ఓ. శ్రీనివాస్. కళాశాల బృందం మరియు పాఠశాల చెందిన సిబ్బంది విద్యార్థులు కళాతపిస్వకులు తదితర వక్తలు పాల్గొని ఉపాధ్యాయులకు అభినందించారు. ఉపాధ్యాయులు అందరూ కూడా పాల్గొనడం జరిగింది 13 మందికి మండల చెందిన పలు రకముల విద్యా బోధన చేయు అధ్యాపక ఉపాధ్యాయులకుఈ అవార్డు కూడా ప్రధానం చేయడం జరిగింది.

## భూ భారతి ధరఖాస్తు లను



**మెదక్ (ప్రజాజ్యోతి )11 సెప్టెంబర్ :** భూభారతి దరఖాస్తులను వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. గురువారం కొల్చారం తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి భూ భారతి రెవెన్యూ దరఖాస్తులను వేగవంతం చేసి తక్షణమే పరిష్కరించాలని . అన్నారు. గ్రామసభల ద్వారా భూభారతి దరఖాస్తులు ఎన్ని వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను త్వరతిగతిన పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. కలెక్టర్ వెంట కొల్చారం తహ సిల్దార్ శ్రీనివాసాచారి, ఇతర అధికారుల సిబ్బంది ఉన్నార్ణు

## రాజి మార్గమే....రాజా మార్గం

**కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి**

**లోక్ ఆధాలత్ లో కేసుల పరిష్కారానికి ఇది ఒక సువర్ణ అవకాశం**



**సిర్గాపూర్/కంగ్టి/ కల్హేర్ సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్, కంగ్టి, కల్హేర్, రూరల్ సీఐ వెంకట్ రెడ్డి గురువారం స్థానిక సీఐ కార్యాలయంలో మాట్లాడుతూ... ఈ నెల 13 తేదీన ఫస్ట్ క్లాస్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ నారాయణ్ ఖేడ్ కోర్టులో లోక్ అదాలత్ లో మీ మీద, మీకు తెలిసిన వాళ్ల మీద, మీ బంధువుల మీద ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని రాజి(కాంప్రమైజ్) చేసుకునేందుకు ఇంకా ఒక్క రోజు మాత్రమే అవకాశం ఉన్నది కాబట్టి. రాజీ చేసుకునే ఇరు వర్గాలు 13/09/2025 రోజు మీ స్థానిక పోలీస్ స్టేషన్, కోర్టుకు హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి, ఆ కేసులను పూర్తిగా క్లోజ్ (తొలగించ) బడును. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, భూతగాదాలుకు సంబంధించిన కేసులు, భార్య భర్తల కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, అక్రమ రవాణా (ఇసుక, మట్టి, కట్టెలు, మద్యం, పేకాట) మరియు "రాజి మార్గమే రాజా మార్గమని" ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు. దీనికోసం ఫిర్యాదు దారుడు, నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని మీ సమీపంలో ఉన్నా స్టేషన్, కోర్టుకు గానీ రావాల్సిందిగా సీఐ వెంకట్ రెడ్డి అన్నారు.

# వైద్య సిబ్బందిని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

విధుల యందు బాధ్యతారహిత్యంతో వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు

అనధికారికంగా కొల్చారం వైద్య సిబ్బంది విధులకు గైర్హాజరవుతున్నట్లు ఆకస్మిక సందర్శనలో గుర్తించిన కలెక్టర్

బాధ్యతారాహిత్యానికి కొల్చారం ఆరోగ్య కేంద్ర సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్న కలెక్టర్

కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక సందర్శనలో వైద్య సిబ్బందిపై వేటు

సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం (ప్రజాజ్యోతి )** కొల్చారం పీహెచ్సీలోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతిరోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో మందుల స్టోర్ రూమ్ లో స్టాక్ వివరాలను తనిఖీ చేసి మందుల గడువు తేదీలను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి తొలగించుటకు చేయుటకు చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తూ హాజరు పట్టికలో సంతకం చేసి విధులకు గైరాజర్ అయిన ముగ్గురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం చర్య తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శన సమయంలో, మెదక్ జిల్లా కుల్చారం పిహెచ్సికి చెందిన కింది ఉద్యోగులు ఎటువంటి సమాచారం లేకుండా, ముందస్తు అనుమతి లేకుండా హాజరు పట్టికలో కింద సంతకం చేసిన వ్యక్తి నుండి ఎటువంటి సెలవు మంజూరు లేకుండా అనధికారికంగా విధులకు గైర్హాజరవుతున్నట్లు గమనించినట్లు కలెక్టర్ తెలిపారు, విధులకు హాజరైనట్టు అటెండెన్స్ రిజిస్టర్లో ఉన్నప్పటికీ అనధికారికంగా వారు విధుల్లో అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక విచారణ నిర్వహించిన తర్వాత, ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా వైద్యఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీరామ్‌ను ఆయన ఆదేశించారు.

# ప్రభుత్వ కళాశాలలో ఫ్రెషర్స్ డే సంబురాలు

క్రమశిక్షణతో చదువుకుని లక్ష్యాలను చేరుకోవాలి

సహాయ ప్రధానోపాధ్యాయురాలు సమీరా నజ్నీన్




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహాయ ప్రధానోపాధ్యాయురాలు సమీరా నజ్నీన్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పెద్ద చింతకుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానోపాధ్యాయుడు ప్రొఫెసర్ హుస్సేన్ మార్గదర్శకాన, సమీరా నజ్మీన్ ఆధ్వర్యంలో గురువారం ప్రెషర్స్ డే సంబరాలు నిర్వహించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలుకుతూ ఘనంగా ఫ్రెషర్స్ డే సంబరాలు వైభవపేతంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ,నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆడెప్ప, సురేష్ కుమార్, హేమంత్, మహేందర్, రాజు, రాములు, జానకి, గణేష్, చంద్రమౌళి, యాదగిరి, చంద్రకళ, అపర్ణ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో రాయపోల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




**రాయపోల్ సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిద్దిపేట జిల్లా స్థాయి ఖో -ఖో పోటీలలో అండర్ -14 బాలికల విభాగంలో రాయపోల్ మండలం ప్రథమ స్థానం, అండర్ -17 బాలికల విభాగంలో తృతీయ స్థానంలో నిలిచిందని పీఈడి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డీఈఓ శ్రీనివాస్ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని క్రీడల వలన శారీరకంగా దృఢంగా ఉంటారని మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కావున విద్యార్థులందరూ వారికి ఆసక్తి ఉన్న క్రీడలలో రాణించాలని వారి ప్రతిభను చాటాలన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలలో రాయపోల్ మండలానికి ఖో ఖో ప్రథమ స్థానం, తృతీయ స్థానం రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటి అనీఫ్, ఉపాధ్యాయులు మంజుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ హెల్పర్ బాలరాజ్ ను సరెండర్ చేస్తే ఉత్తర్వులు జారీ చేసిన

జిల్లా కలెక్టర్

ఎస్ ఈ ఎన్ రఘువీర్



**కల్హే ర్. 11. సెప్టెంబర్ ట ప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని మార్డి గ్రామానికి చెందిన మిషన్ భగీరథ హెల్పర్ గా విధులు నిర్వహిస్తున్న బొమ్మల బాలరాజును కలెక్టర్కు సరెండర్ చేస్తూ మిషన్ భగీరథ ఎస్.ఈ ఎన్.రఘువీర ఉత్తర్వులు జారీ చేశారు. బాలరాజుపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన పిదప. ఈ నిర్ణయం తీసుకున్నారు. తప్పుడు ధ్రువపత్రాలతో ఉద్యోగంలో చేరాడని, అతనికి సంబంధించిన ఒక కేసులో కోర్టుకు హాజరై మిషన్ భగీరథ కార్యాలయంలో హాజరు వేసుకున్నట్లు ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. అందువలన బొమ్మల బాలరాజును సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు

## భారత రాజ్యాంగమే దళిత,గిరిజనులకు రక్ష

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య



**గజ్వేల్ సెప్టెంబర్ 11ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగం ద్వారానే దళిత,గిరిజనులకు రక్షణ పొందుతున్నారని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య అన్నారు.గత మూడు రోజులు గా ఆంధ్ర ప్రదేశ్ లో పర్యటిస్తున్న బక్కివెంకటయ్య బృందం గురువారంనాడు గుంటూరు లోని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకొవాలన్నారు.ఒక దళిత సంస్థ అయిన డిబిఅర్సి కి స్వంత భవనం వుండటం దళిత సాధికారతకు సాక్ష్యం అన్నారు.దళిత ఉద్యమం రాజకీయాలకు లకు అతీతంగా స్వతంత్రంగా కొనసాగడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా డిబిఅర్సి సిఇఓ అల్లడి దేవకుమార్ సంస్థ కార్యక్రామాలను వివరిస్తూ ఎస్సీ ఎస్టీ అత్యాచారాల చట్టం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాలను పర్యవేక్షిస్తున్నామన్నారు.భారత రాజ్యాంగం పై అవగహన కల్పిస్తున్నామని,యానాదులు, స్వచ్ఛ కార్మికుల హక్కుల రక్షణ కొసం పని చెస్తున్నామని వివరించారు. రాజ్యాంగ పిఠిక చిత్ర పటంతో డిబిఅర్సి బృందం చైర్మన్ బక్కివెంకటయ్య ఘనంగా సన్మానించారు. గుంటూరు అమరవాతి లో బౌద్దారామాన్ని, విజయవాడ కనకదర్గ మాతను చైర్మన్ దర్శించారు. వివిధ సంఘాల నాయకులు చైర్మన్ బక్కివెంకటయ్య ను, కమిషన్ సభ్యులు రాముబాబు నాయక్, జిల్లా శంకర్, డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ లను ఘనంగా సన్మానించారు.

# యూరియా కోసం చెప్పులు రాళ్ల లైన్ రైతుల ఆవేదన

**కొండపాక: సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** ....పంట పొలంలో చెమటలు చిందించే రైతు బిడ్డ, ఇప్పుడు ఎరువుల కోసం క్యూలైన్‌లలో చెమటలు చిందిస్తున్నాడు. యూరియా కోసం పడుతున్న కష్టాలు ఊహించలేనివి. కుకునూరుపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఉదయం 4 గంటలకే రైతులు లైన్ కట్టడం ప్రారంభించారు. ఎవరు ముందుంటే వారికి యూరియా అందుతుందేమోనని అర్ధరాత్రి నుంచే రైతులు క్యూలో నిలబడి వేచి చూస్తున్నారు. రెండు రోజులుగా యూరియా రాకపోవడంతో, తమ స్థానాలను కాపాడుకోవడానికి చెప్పులు, రాళ్లు పెట్టి లైన్‌లో గుర్తు పెట్టుకోవడం రైతుల దుస్థితిని అద్దం పట్టిస్తోంది. ఎవరు ముందుండాలన్న పోటీతో రాత్రి పూటే లైన్ కట్టే పరిస్థితి వచ్చింది.యూరియా రాక ఆలస్యం అవుతుంది. క్యూలో నిలబడటమే పెద్ద పని అయింది. యూరియా కోసం ఇంత కష్టాలు పడాల్సి రావడం దురదృష్టం" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల కష్టాలు చూసి స్థానిక ప్రజలు కూడా ఆందోళన చెందుతున్నారు. "అన్నదాత ఇంత ఇబ్బందులు పడకూడదు. ఎరువులు సరఫరా అయ్యేలా అధికారులు ముందుకు రావాలి" అని



గ్రామస్థులు చెబుతున్నారు.



# వజ్రమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**గజ్వేల్ సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి ఇటీవలే మృతి చెందిన విషయం తెలుసుకొని వంటేరు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జగదేవపూర్ మండల అధ్యక్షులు పోచంపల్లి రాజు, మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు మాసపాక యాదగిరి, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు దేవదానం ,ఎం ఎస్ పి నాయకులు గడ్డం వెంకటేష్, మాదిగ జేఏసీ ఉపాధ్యక్షులు మాస పాక యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి తప్పెట్ల కరుణాకర్, ఎంఆర్పిఎస్ మండల ఉపాధ్యక్షులు గొల్లపల్లి రవీందర్, తిమ్మాపూర్ గ్రామ అధ్యక్షులు పోసానిపల్లి రమేష్, గొల్లపల్లి గ్రామ అధ్యక్షులు తెడ్డు ప్రకాష్, గోపాల్పూర్ గ్రామ అధ్యక్షులు మాసపాక మహేందర్, తీగుల్



నర్సాపూర్ గ్రామ అధ్యక్షులు మాసపాక నరసింహులు, దౌలాపూర్ జై భీమ్ యూత్ అధ్యక్షులు పెద్దలు, ఎమ్మార్పీఎస్ నాయకులు గుండ్రు నర్సింలు పోసాన్ పల్లి సాయిలు, పోసాన్ పల్లి కిష్టయ్య, గుండ్రు కనకయ్య, వేముల మహేందర్, బాలకిషన్, శ్రీకాంత్, కర్రే సుధాకర్, కర్రే కరుణాకర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

**కొండపాక,సెప్టెంబరు 11 (ప్రజాజ్యో తి)** ఉమ్మడి కొండపాక మండలంలో పలు గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులపై గురువారం కొండపాకలో సామాజిక తనిఖీ నిర్వహించారు. ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు చేపట్టిన పనుల వివరాలు తెలిపారు. సంవత్సరంలో ఉపాధి హామీ కింద ఏడు కోట్ల 17 లక్షల 18 వేల 450 రూపాయల పనులు, పంచాయతీరాజ్ శాఖ లో ఒక కోటి 63 లక్షల పదహారువేల245 రూపాయల పనులు, మన ఊరు మన బడి కింద రెండు లక్షల




మూడు వేల రూపాయల పనులకు వ్యయం చేయగా సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, కొండపాక, కుకునూర్ పల్లి మండలాల ఎంపీడీఓ లు వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, అంబుడ్స్ మెన్ ఖాజా అరిఫ్ అలీ, విజిలెన్స్ అధికారి గణేష్, పి ఆర్ ఏ ఈ తిరుపతి రెడ్డి, ఏ పి ఓ సర్వర్ పాషా రెండు మండలాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు, సోషల్ ఆడిట్ బృందం పాల్గొన్నారు.


# ప్రతాపరెడ్డి ని పరామర్శించిన డిబిఎఫ్ నేతలు

**గజ్వేల్ సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** అటవి అభివృద్ధి సంస్థ రాష్ట్ర మాజీ చైర్మన్, బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు వంటేరు ప్రతాపరెడ్డి ని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామిలు పరామర్శించారు. ప్రతాపరెడ్డి తల్లి వజ్రమ్మ మరణించిన విషయం తెలుసుకొని గురువారంనాడు జగదేవ్ పూర్ మండలం దౌలాపూర్ లో వంటేరు వజ్రమ్మ చిత్ర పటానికి పువ్వులు వేసి నివాళులు అర్పించారు. తీగుల్ మాజీ సర్పంచ్ ఎల్లయ్య కు పరామర్శ తీగుల్ మాజీ సర్పంచ్ హెచ్.ఎల్లయ్యను డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, జర్నలిస్టు చిన్ని కృష్ణ పరామర్శించారు.




## లోక్ ఆధాలత్ లో కేసుల పరిష్కారానికి పిలుపు

: ఎస్సై సుజిత్




సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల హద్నూర్ ఎస్సై సుజిత్ గురువారం మాట్లాడుతూ...ఈ నెల 13/09/2025 తేదీన ఫస్ట్ క్లాస్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ జహీరాబాద్ కోర్టులో లోక్ అదాలత్ లో మీ మీద, మీకు తెలిసిన వాళ్ల మీద, మీ బంధువుల మీద ఏవైనా కేసులు ఉన్నట్లైతే వాటిని రాజి (కాంప్రమైజ్) చేసుకునేందుకు ఒక్క రోజు 13/09/2025 వరకు మాత్రమే అవకాశం ఉంది కాబట్టి. రాజీ చేసుకునే ఇరు వర్గాలు ఈ ఒక్క రోజు మాత్రమే వీలు ఉంది కాబట్టి మీ సమీప పోలీస్ స్టేషన్, కోర్టుకు హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి, ఆ కేసులను పూర్తిగా క్లోజ్ (తొలగించ) బడును. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, భూతగాదాలుకు సంబంధించిన కేసులు, భార్య భర్తల కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, అక్రమ రవాణా (ఇసుక, మట్టి, కట్టెలు, మద్యం, పేకాట) మరియు ఇతర కేసులు వంటివి రాజి కుదుర్చుకునే సువర్ణ అవకాశం "రాజి మార్గమే రాజా మార్గమని" ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు. దీనికోసం ఫిర్యాదు దారుడు, నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని మీ సమీపంలో ఉన్నా పోలీస్ స్టేషన్, కోర్టుకు గానీ రావాల్సిందిగా ఎస్సై సుజిత్ అన్నారు.

## భవన్ నిర్మాణ కార్మికులకు పరిహారం పెంపు పై హర్షణీయం

.......భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూబల శ్రీశైలం



**తొగుట సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం భవన్ నిర్మాణ కార్మికులకు చెల్లించే పరిహారాన్ని పెంచడం హర్షించదగ్గ విషయమని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూబల శ్రీశైలం కొనియాడారు. గురువారం తొగుట మండల భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో కార్మికులకు పరిహారం పెంచిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకు తొగుట కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లింగాల కృష్ణ తో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున ఎలాంటి సంక్షేమ పలితాలు వున్న దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్లి సక్షేమ పలితాలు అందేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల అధ్యక్షుడు కంచం స్వామి, ప్రధాన కార్యదర్శి భయానా చందు, కోశాధికారి కసార్ల నర్సింల, బి.రవి, దకాని జాని, ఎండి మస్తాన్, కురుమ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

ఏర్పాటుతోపాటు నిర్వహణ ముఖ్యం

దుద్దెడలో సీసీ కెమెరాలను ప్రారంభించిన సీపీ




**కొండపాక సెప్టెంబరు 11 .. ప్రజా జ్యోతి...** సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ లో కీలక పాత్ర పోషిస్తాయని, నేరస్తులను పట్టుకోవడం సులభతరం అవుతుందని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు కొండపాక మండలం దుద్దెడలో దాతల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చన్నారు. నేరరహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు.ప్రజలకు భద్రత, సెన్సాఫ్ ఆఫ్ సెక్యూరిటీ కలిగించడంలో సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని పేర్కొన్నారు.దుద్దెడ గ్రామంలో రాజీవ్ రహదారి ఎంట్రీ, ఎగ్జిట్, గ్రామంలోని ముఖ్యమైన చౌరస్తాలలో 30 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతో పాటు గ్రామ పెద్దలు గ్రామ ప్రజా ప్రతినిధులు వ్యాపారస్తులు భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. సీసీ కెమెరాలు ఉన్న ఇండ్లల్లో కాలనీలలో గ్రామాలలో నేరస్తులు నేరం చేయడానికి భయపడతారని తెలిపారు. ప్రశాంతంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సూచించారు. సిద్దిపేట జిల్లాలో సీసీ కెమెరాలు ఉండి పనిచేయని సిసి కెమెరాలు విషయంలో నూతన సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జియోట్యాగింగ్ ద్వారా సిద్దిపేట కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేసిన తర్వాత హైదరాబాద్ కమాండ్ కంట్రోల్స్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా షాపుల యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని ఒక కెమెరా రోడ్డు వైపు పెట్టుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు పెట్టడంతో పాటు అవి పని చేసే విధంగా ప్రతిరోజు మానిటర్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన మాజీ సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్ గౌడ్, మమ్మద్ ఖలీల్, రమేష్, మంచాల శ్రీనివాస్ ఆరెపల్లి శ్రీనివాస్, రమేష్, వనజ, నాగప్రసాద్, శివకుమార్, శ్రీనివాస్, రాజేష్, ఐలయ్య, యెల్లం, శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీనివాస్, ఆంజనేయులను అభినందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, త్రీ టౌన్ సి ఐ విద్యాసాగర్, ఎస్ఐ చంద్రయ్య, గ్రామ ప్రజలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు, గ్రామ మహిళా సంఘాల మహిళా ప్రతినిధులు, స్కూల్ విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ చట్టాలపై అవగాహన ఉండాలి





**తొగుట సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** మహిళలు వారికి ఉన్న రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తొగుట సిఐ ఎస్. కే. లతీఫ్ విద్యార్థినికి సూచించారు. తొగుట జిల్లా పరిషత్ హై స్కూల్, విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్టీజింగ్, గంజాయి వంటి ఇతర మత్తు పదార్థాలు డ్రగ్ తదితర అంశాల పై గురువారం తొగుట సిఐ లతీఫ్, ఎస్ఐ రవికాంత్ రావు, గజ్వేల్ షీటీమ్ బృందంతో మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని, గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాలు, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాలు, గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవలు, మహిళలు గృహహింస, వరకట్నం, శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాలు, స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించామన్నారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలి, విద్యార్థినీలను ఎవరైనా వేధించిన రోడ్లపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించినట్లయితే డయల్ 100, సిద్దిపేట షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సైబర్ నేరాల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరస్తులు పంపే ఏ లింకులు కూడా ఓపెన్ చేయొద్దని, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఉపేందర్, ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి, మహిళ కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి తొగుట సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు ఆహ్వానం

కవితను కలిసిన చింతమడక గ్రామ కుల సంఘాల నేతలు



**సిద్దిపేట రూరల్ , సెప్టెంబర్ 11,(ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రజల సంస్కృతికి సాంప్రదాయాలకు అద్దం పట్టే అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ, అలాంటి పండుగకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామ కుల సంఘ నేతలు హైదరాబాదులో గురువారం కలిసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే బతుకమ్మ పండుగ వేడుకలను గ్రామంలో కవితను ముందుండి ప్రారంభించాలని కోరారు. గ్రామస్తుల తరఫున మాట్లాడిన నాయకులు, ఈనెల ఇరవై ఒకటవ తేదీ బతుకమ్మ పండుగను గ్రామంలో కవిత ప్రారంభిస్తే మాకు గౌరవంగా భావిస్తామని విజ్ఞప్తి చేశారు.చింతమడక గ్రామం నుండి రావడం పట్ల కవిత చాలా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి హామీ నెరవేర్చుతున్న రేవంత్ సర్కార్

-కామారెడ్డి సభతో కాంగ్రెస్ సత్తా చాటాలి

- డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి




**సిద్దిపేట, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):-** ఇచ్చిన ప్రతిని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి అన్నారు. ఈ నెల 15 వ తేదీన కామారెడ్డి లో నిర్వహించనున్న బహిరంగసభకు సిద్దిపేట నుండి పెద్ద సంఖ్యలో జనసమీకరణ నిమిత్తం గురువారం నాడు పార్టీ జిల్లా కార్యాలయంలో నాయకులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి లో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగసభ కు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుతున్నారని,ఇట్టి సభకు పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించి ద్వారా కాంగ్రెస్ పార్టీ శక్తిని చూపించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ అసెంబ్లీలో చట్టం తెస్తే అది ఆమోదం చెందకుండా బీజేపీ కుట్ర పన్ను తుందన్నారు. గతంలో కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ పేరులో ఇచ్చిన మాటకి కట్టుబడి ఉందని ,అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు యూరియా పేరుతో కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం కొరత సృష్టించి దళారులకి యూరియా దోచిపెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందిస్తోందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో అందరూ కార్యకర్తలు కష్టపడి అత్యధిక స్థానాలు గెలుచుకోవాలని డాక్టర్ సూర్యవర్మ, పీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం , కిసాన్ సెల్ కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి, డి సి సి అధికార ప్రతినిధి బుచ్చి రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ మంద పాండు, సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ఇద్దరి అరెస్ట్

**గజ్వేల్ సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** ఇంట్లోకి చొరబడి కత్తితో పొడిచి హత్యాయత్నం చేశాడని తీగుల బాలచంద్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన జగదేవ్ పూర్ పోలీసులు. వివరాలలోకి వెలితె జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో పది హెను రోజుల క్రితం తన పైన వద్దే బాబు అనే వ్యక్తి తన ఇంట్లోకి చొరబడి కత్తితో పొడిచి హత్యాయత్నం చేశాడని తీగుల బాలచంద్రం ఫిర్యాదు మేరకు జగదేవ్ పూర్ పోలీసులు ఇట్టి విషయంలో విచారణ చేపట్టగా వద్దే బాబును పట్టుకొని విచారించగా కీలక విషయాలు వెలుగు లోకి వచ్చాయి. బాబుకు, బాలచంద్రం భార్య మమతకు గత సంవత్సర కాలంగా వివాహేతర బంధం ఉంది. ఇట్టి సంబంధం గురించి తెలిసిన బాలచంద్రం, మమత యొక్క సోదరులైన మహేష్, లక్ష్మణులు తెలపగా బాబును, మమతను రెండుసార్లు మందలించారు. దాంతో వీరు ఇరువురికి కలుసుకోవడం కష్టం కావడంతో బాలచంద్రాన్ని చంపివేస్తేనే తాము స్వేచ్ఛగా తిరగవచ్చు బాలచంద్రం పడుకున్న తర్వాత మమత బాబుకి ఫోన్ చేసి నేను ఇంటి యొక్క తలుపు తీశాను నువ్వు వచ్చి చంపెయ్ అని చెప్పగా బాబు ఐరన్ రాడు, కూరగాయలు కోసే కత్తిని తీసుకుని వెళ్లి బాలచంద్రం మేడ వీపు చేతి తలపైన గాయాలు చేసినాడు.



చనిపోయాడు అనుకుని వెంటనే అక్కడి నుండి పారిపోయాడు. బాబు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలాగా గురువారం పట్టుకొని విచారించగా మమతనే తన భర్తను చంపమని ప్రోత్సహించింది. మమతను కూడా అదుపులోకి తీసుకొని ఇరువురిని జ్యూడిషియల్ రిమాండ్ నిమిత్తం గజ్వేల్ కోర్టులో హాజరు పరిచిన జగదేవపూర్ ఎస్సై కృష్ణా రెడ్డి.ల

# వెనువెంటనే సమస్యలు పరిష్కరించాలి

– పలు వార్డుల్లో పర్యటించిన కమిషనర్

**సిద్దిపేట, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):–** ప్రస్తుత వర్షాకాలంలో పారిశుధ్య సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని కమిషనర్ అశ్రిత్ కుమార్ సిబ్బందికి సూచించారు. గురువారం నాడు పట్టణంలోని 7,15 వార్డులలో పర్యటించారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని తెలపడంతో వెంటనే సంబంధిత సిబ్బందిని పిలిపించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పిచ్చి గడ్డి, చీదు అధికంగా ఉంటుందని కావున ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. మంగళ కాలనీ లో మురికి కాలువ నిర్మాణం యొక్క గోడ కూలిపోవడంతో మరమ్మతులు చేయాలని కమిషనర్ ను కోరారు. వార్డులో పర్యటిస్తున్న సమయంలో మంచి నీటిని వృధా చేయడం గమనించి వెంటనే ఇంటి యజమానురాలను పిలిచి మంచినీటిని వృధా చేయకూడదని అవగాహన కల్పించారు. ఇంటికి సరిపడా నీటిని పట్టుకున్న అనంతరం మీరు వృధా కాకుండా కట్టేయాలని సూచించారు. అనంతరం 15 వ వార్డు గాడిచర్లపల్లి లో ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సందర్శించడం జరిగింది. ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ప్రాంగణంలో నీరు అలాగే నిలిచి ఉండడంతో వీటిని వెంటనే తొలగించాలని పాఠశాల అధికారులకు సూచించారు. లేనిచో దోమ



లార్వా వృద్ధి చెంది దోమల వ్యాపించి మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు వెంటనే నీటిని తొలగించాలని సూచించారు. పాఠశాలలో ఉన్నటువంటి వంటగదిని పరిశీలించారు. బాల వికాస్ పక్కన,హనుమాన్ దేవాలయం ఎదురు వీధిలో నూతన సి సి రోడ్డు నిర్మాణం చేయాలని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వార్డులో నీటి సరఫరా,విద్యుత్ దీపాల సమస్యను సైతం అధికారుల దృష్టికి తీసుకురాగా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్. సి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు , ప్రజా ప్రతినిధులు ముత్యాల బుచ్చి రెడ్డి, పాతూరి శ్రీనివాస్ రెడ్డి, మొయిజ్, సిబ్బంది దేవరాజు,ప్రవీణ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల శ్రమదానం

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):–** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పొన్నాల గ్రామంలో కొనసాగుతున్న శీతాకాల రెండవ రోజు కొనసాగింది. ఉదయం వేళల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తెలంగాణ డెంటల్ హాస్పిటల్ నుండి విచ్చేసిన డాక్టర్లు అరవింద్ ,స్పందన రమాదేవి, నవీన్ లు వైద్య శిబిరంలో పాల్గొని గ్రామంలోని 30 మందికి పైగా వ్యక్తులను పరీక్షించి వైద్య సూచనలు అందించారు. అనంతరం ప్రతిభా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూర్య ప్రకాష్ శిబిరానికి విచ్చేసి నైతికత మానవ విలువలు అనే అంశంపై మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల సమాజం పట్ల మీ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తూ ఆదర్శవంతమైన



సమాజాన్ని నిర్మించాలని సూచించారు. ఈ శిబిరానికి విచ్చేసిన వైద్యులను వక్తలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జీవన్ కుమార్ అభినందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సామ శివ నాది వాలంటీర్లను మార్గదర్శనం చేస్తూ ముందుకు సాగుతున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– సిద్దిపేట జిల్లాలో మూడు రోజులపాటు భారీ వర్షాలు

పోలీస్ కమిషనర్ డా.

అనురాధ



**సిద్దిపేట, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి)** వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు జిల్లాలో ఈరోజు, రేపు వరుసగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పోలీస్ కమిషనర్ డా. బి. అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ పలు సూచనలు చేశారు. పోలీసులు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. చెరువులు, వాగులు, కుంటలు నిండుకుండలా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు . అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు వాయిదా వేసుకోవాలనీ, పాత బడ్డ ఇళ్లలో నివసించే వారు జాగ్రత్తలు తీసుకుని అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలన్నారు. పిల్లలు, ప్రజలు చెరువులు, వాగులు దగ్గరికి వెళ్లకూడదనీ, విద్యుత్ స్తంభాలు, పరికరాలను ముట్టుకోరాదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 నెంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు భేష్..



**బెజ్జంకి సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ రోడ్డులో పారిశుధ్య కార్మికులు గురువారం సాయంత్రం వర్షాన్ని సైతం లెక్క చేయకుండా, రోడ్డు ప్రక్కన ఉన్న గడ్డిని చదును చేస్తూ, వారి విధులలో నిమగ్నమవడం, ఆ రోడ్డున వెళ్లే వాహనదారులు, బాటసారులను విస్మయానికి గురి చేసింది. విధుల పట్ల వారు అంకితభావంతో చేస్తున్న సేవను చూసిన ప్రతి ఒక్కరూ పారిశుధ్య కార్మికుల సేవలు భేష్ అని కొనియాడారు.

## నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ అధిపతిగా ఇంజనీర్ కుల్మన్ ఘీసింగ్ నియామకం

**హైదరాబాద్ :** నేపాల్లో హింసాత్మక నిరసనలతో నెలకొన్న రాజకీయ సంక్షోభానికి తాత్కాలికంగా తెరపడింది. యువత (జెన్–జి) చేపట్టిన ఉద్యమం తీవ్రరూపం దాల్చడంతో ఓలి ప్రభుత్వం కుప్పకూలింది. దీంతో దేశాన్ని ఎన్నికల వరకు నడిపేందుకు ఏర్పాటైన అపద్ధర్మ ప్రభుత్వ సారథిగా ప్రముఖ ఇంజనీర్, నేపాల్ విద్యుత్ అథారిటీ అధిపతి కుల్మన్ ఘీసింగ్ ఎంపికయ్యారు. దేశంలో విద్యుత్ కోతలకు చరమగీతం పాడిన వ్యక్తిగా, అవినీతి మరకలేని స్వచ్ఛమైన నేతగా ఆయనకు మంచి పేరుంది. అవినీతి, అసమర్థ పాలనకు వ్యతిరేకంగా జెన్–జి యువత చేపట్టిన ఉద్యమం తీవ్ర రూపం దాల్చడంతో ఓలి ప్రధాని పదవి నుంచి తప్పుకోగా, నిరసనకారులు పార్లమెంటు భవనానికి

# పెండింగ్లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలి

-రాయపోల్ ఎస్ఐ కుంచం మానస.

**రాయపోల్ సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** ఈ నెల 13 వ తేదీన శనివారం గజ్వేల్ కోర్టు ప్రాంగణంలో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులు రాజీపడి తొలగించుకోవచ్చని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిమినల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని అన్నారు. రాజీ మార్గం రాజ మార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు




కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

– సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):–** సమాజంలో పని ప్రదేశాల్లో పురుషులతో పాటుగా మహిళలకు కూడా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ,సామాజిక అణిచివేత నుండి రక్షించాలని, పని భద్రత కల్పించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ కోరారు. గురువారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలో కార్మిక కర్షక భవనం శ్రామిక మహిళ జిల్లా సదస్సు ప్రవీణ అధ్యక్షతన జరిగింది .ఈ సదస్సుకి ముఖ్యఅతిథిగా హాజరైన పద్మశ్రీ మాట్లాడుతూ సిఐటియు కార్మిక సమస్యల పై అనునిత్యం పోరాడుతూనే మరోవైపు 1979 నుండి కార్మిక వర్గంలో ఉన్న శ్రామిక మహిళలు కూడా పని ప్రదేశాల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పైన ప్రత్యేకంగా కృషి చేయాలని నిర్ణయించుకొని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పని భద్రత కల్పించాలని, లైంగిక వేధింపులు అరికట్టాలని, సామాజిక అణిచివేత వ్యతిరేకంగా పోరాడుతున్న సంఘం సిఐటియు అన్నారు. ప్రభుత్వాలు మారినా శ్రామిక మహిళలకు భద్రత కరువైందని ,పని ప్రదేశాల్లో వేధింపులు, ఆర్థిక అసమానతలు నేటికీ కొనసాగుతున్నాయన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ లో, ప్రైవేటు హాస్పిటల్లో, ప్రైవేటు పాఠశాలలో తదితర సంస్థల్లో పని




చేస్తున్నటువంటి శ్రామిక మహిళలకు తగిన గుర్తింపు ఇవ్వకుండా శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేస్తున్నారని వారికి సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా ఆర్థిక అసమాన తొలగిపోయినందుకు కృషి ప్రత్యేకంగా చేస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ ఎం, పద్మ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, శ్రామిక మహిళలు రేణుక, భాగ్యలక్ష్మి, లత దేవమ్మ రేణుక, సుజాత తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాధికారం దిశగానే అడుగులు

-బి.సి.వై పార్టీలో చేరిన చక్రధర్ గౌడ్

**సిద్దిపేట, సెప్టెంబర్11(ప్రజాజ్యోతి):–** బలహీనవర్గాలను రాష్ట్రంలో ఉన్న పార్టీలన్నీ ఓటు వేసే ముడి సరుకుగానే చేస్తున్నాయని, ఇక మీద రాజ్యాధికారమే లక్ష్యంగా పయనం ఉంటుందని గాదగోని చక్రధర్ గౌడ్ అన్నారు. గురువారం నాడు భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచందర్ యాదవ్ చేతుల మీదుగా పార్టీ తెలంగాణ కార్యాలయంలో చక్రధర్ గౌడ్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ అధికార పార్టీలో




కొనసాగుతున్న దోపిడీని అడ్డుకోవడానికి, బి సి లకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే బి సి వై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలను తెలియచేస్తూ పార్టీ బలోపేతం కోసం ముందుకు సాగనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ లో కష్టపడే వారికి స్థానం లేదని కాంగ్రెస్ ను వదిలేస్తే, తన కష్టాలను గుర్తించి, నిజాయితీగా దోపిడీ పై సాగిస్తున్న పోరును గమనించి పార్టీలో అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.రైతులు కాంగ్రెస్ సర్కారు తో తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని, బి సి లను అన్ని పార్టీలు ముడి సరుకుగానే వాడుకుంటున్నందున రాబోయే రోజుల్లో రైతులకు అండగా, బి సి ల వెంట ఉంటామన్నారు. బలహీనవర్గాలకు రాజ్యాధికారం కావాలనుకునేవారంతా బి సి వై పార్టీతో కలిసి రావాలని కోరారు.

## మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం

ఎస్ఐ బోయిని సౌజన్య



**బెజ్జంకి సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):** మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారమని, పచ్చని చెట్లు ఆరోగ్యాన్ని కాపాడుతాయని, ఆయుష్షును పెంచుతాయని ఎస్ఐ బోయిని సౌజన్య అన్నారు. గురువారం రోజు బెజ్జంకి మండల కేంద్రంలోని ఎల్ల బండి చౌరస్తా సమీపంలో, శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవస్థాన ఆవరణలో యువజన నాయకుడు సంగెం మధు ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ఐ బోయిని సౌజన్య, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్ లు హాజరై, మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భవిష్యత్ తరాల ఆరోగ్యం కోసం మొక్కలు నాటాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కరవేణి పోచయ్య, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, బైరి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఇస్కిల్ల ఐలయ్య, కొట్టె నర్సింగం, ఆలయ ప్రధాన అర్చకులు శేషం మధుసూదనాచార్యులు, సునీత, క్షేత్ర సహాయకురాలు రావుల లలిత తదితరులు పాల్గొన్నారు.

## పదవి ఉన్నా లేకున్నా పేదలకు సేవ చేస్తా

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్



**దౌల్తాబాద్. సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి.** తనకు పదవి ఉన్నా లేకున్నా దుబ్బాక నియోజకవర్గ పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమని. ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన గ్రామ సీనియర్ నాయకులు ఎంకోల బాలయ్య అతని భార్య రాజవ్వ మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.అలాగే అదే గ్రామానికి చెందిన జెర్ర లచ్చవ్వ. భర్త మల్లయ్యలు మృతి చెందగా వారి కుమారుడు కిష్టయ్య కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తాను 35 సంవత్సరాల నుంచి పదవిలో ఉన్నా లేకున్నా బడుగు బలహీన వర్గాల ప్రజల మధ్య ఉన్నానని. వారి ఆశీస్సులతో తాను ఇంత స్థాయికి ఎదిగానని అయినప్పటికీ తాను పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ఆపదలో ఉన్న ఎవరైనా ఫోన్ కాల్ చేస్తే వెంటనే వారి కుటుంబాలను పరామర్శించి సాహయ సహకారాలు అందిస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రతి పండుగలకు ఏదోరకంగా సహాయ సహకారాలు దాతాల సహకారంతో సహాయం తోచిన విధంగా అందిస్తున్నామని గుర్తు చేశారు. తనకు రాజకీయ ఓనమాలు నేర్పిన దుబ్బాక నియోజకవర్గ ప్రజలను జీవితాంతం మరిచిపోనని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకింది మంజూరు. నాయకులు జెర్ర యాదయ్య. కిష్టయ్య. రాజయ్య. మైపాల్. ముత్యాల వెంకటయ్య. రాజయ్య. తదితరులు పాల్గొన్నారు.